అమెరికాలో మదాం చాంగ్ కైషెక్




(1) ప్రసిద్ధ సినిమాతార మేరీ పిక్‌ఫర్డ్ మదాం చాంగ్ కైషెక్‌ను అందమైన అమెరికన్ గులాబీ పువ్వుల గుత్తులతో బహుకరించుతూవుంది. (2) శాన్‌ఫ్రాన్‌సిస్కోలో అమెరికన్ అధ్యక్షుని కడగొట్టు కుమారుడు లెఫ్టినెంట్ జాన్‌రూజ్‌వెల్ట్ సతీ సమేతంగా మదాం చాంగ్‌కైను సందర్శించారు. (3) సన్‌యట్‌సెన్ స్మారకదినోత్సవ సందర్భంలో మదాం సాన్ ఫ్రాన్‌సిస్కోలో సన్‌యట్‌సెన్ విగ్రహంకడ పూలమాలలను ఉంచుతూ ఉన్నప్పటి దృశ్యం. (4) చైనాలో జపాన్ సేనల నెదిరించుతూవున్న అమెరికన్ బాంబర్ విమానాలు. చీనాకు ఇప్పుడు అమెరికన్ ఆయుధాలు సప్లయి అవుతున్నాయి.

ఉత్తమి

నవల] [శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

14

నారమ్మ అగ్గయిపోగా, గోవిందమ్మ నీరయిపోయింది.

గణాచారి కళ్లల్లాగ నిప్పులు కక్కుతున్న నారమ్మ కళ్లు చూడలేక కొంచెం వెనక్కి వాలి, మొగమున్నూ పక్కకి తిప్పేసుకుం దామె.

ఈ ఆనుకూల్య ప్రాతికూల్యాలు సమన్వయించుకోలేకపోయిం దామె.

గోవిందమ్మ అనర్థ గ్రహించి నారమ్మ ప్రసన్న అయింది; కాని చూస్తూ వూరుకుంది.

అప్పటికి ధైర్యం చిక్కబట్టుకుని "నాకేమీ తెలవడం లేదత్తా! అంతా విప్పి చెప్పవమ్మా" అంటూ నారమ్మ రెండు చేతులూ పట్టుకుని ప్రాధేయపడింది గోవిందమ్మ.

"చెబుతున్నాను కాదూ తల్లీ?" అని మళ్లీ సాదరంగా ప్రారంభించింది నారమ్మ.

"సినీమా చూడా లని వుబలాటపడితే రాజును పేంద్రం తీసుకువెళ్లా డంట? అంజమ్మప్పని తిమ్మన్న."

గోవిందమ్మ వూకొట్టింది.

తిరుగుబంకి దొరకగా, తననూ నాన తానూ వెళ్లిం దంట ఆ సినీమాకే కూతుర్ని వెంటబెట్టుకుని తిరపతమ్మ."

"తిమ్మన్న సంగతి తెలిసేనా?"

"తెలవదంట."

గోవిందమ్మ మళ్లీ వూకొట్టింది.

"ఆట అయిపోయాక తిమ్మన్న బండి పూనస్తూ వుంటే చూశి, ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ—"

"తక్కుతూ తారుతూ—"

"అవునంట; కాని చాటున వున్న అంజమ్మప్పని చూసి తెల్లపోయిం దంట."

"అది కని పెట్టిందా అంజమ్మవదిన"

"లేదంట. పైగా అమాయికం మనిషి కాదూ? ఇంటికి వస్తావా అనడిగిం దంట."

"అడిగితే?"

"ముందు బండెక్కి తరువాతే బరు లు చెప్పిం దంట."

"ఎంత జంతమ్మా? అంజమ్మవదినా తన మూరుకూ—"

"విన్నా చూసినా యెవరూ అనుమానించరుగా?"

బుగ్గలు నొక్కుకుంది గోవిందమ్మ.

"పెనిమిటి పోయాక అదే మొదలంట తిమ్మన్నతో మాట్లాడ్డం. అంజమ్మప్ప కునికి ప్లాన్లంట. "వూరుకో" మని ఒకటే గిల్లడం అంట కూతురు. అయినా, నడుమూ బెరుకూ లేకుండా మాట్లాడేసిం దంట, ఇంటికి వచ్చినాకా, లోకం సంగతి."

గోవిందమ్మ గుండెలు కొట్టుకుంది.

"తిమ్మన్న పిల్లలు తనపిల్లలే అన్నంత మనుకోరం చూపించిందంట."

"తను పెంచుతుం దటనా?"

"వినవమ్మా, వెర్రితల్లీ!"

"సరే సరే"

"తన ఇంటిదగ్గిర తాను దిగి, "తిరపతమ్మ నింటిదగ్గిర దింపి రారా నాయనా" అందంట అంజమ్మప్ప"

"ఆపళంగా మురిసిపోయా బండితోలా డంట తిమ్మన్న. అవునా?" అనడిగింది గోవిందమ్మ, గుసగుసగా.

"కాకేం?" అంటూ ఘురూయించి మళ్లీ ప్రారంభించిది నారమ్మ.

"బండి కదిలాక తన పాలాలమాట తెచ్చిం దంట ముందు తిరపతమ్మ. నారింజతోట నీళ్ల స్థయిపోతోంది చూసి పెడుతూ వుండమం దంట. ధాన్యం అమ్మెయ్యాలి, గర రాబట్టిపెట్ట మం దంట"

"తనస్వయమాలు చూసి పెడుతూవుం టే"

"అదీ యెత్తు, చూశావా?"

"శాబాసు"

"బండి ఆగీ ఆగకుండతోటే "బావయ్యకి ధానం తీసుకురా" అని కూతు ర్నింటోకి పంపేసిందంట"

సిగ్గు అదిమి పెడుతున్నట్టు ముడుచుకు పోయింది గోవిందమ్మ.

"ఎడ్లని దువ్వుతూ బండిముందు నుంచుని వున్నాడంట తిమ్మన్న. మెల్లిగా దగ్గిరికి చేరి చెయ్యి పట్టుకుందంట"

ఇది వినడమే కష్టంగా వున్నట్టు మొగం పక్కకి తిప్పుకుని కలికింది గోవిందమ్మ.

"సంతే అందట"

గోవిందమ్మ వోరచూపులు చూసింది.

"కాని ముందు తన కూతుర్ని పెళ్లి చేసుకో మందంట"

ఇలా చెప్పి, పెదిమలు బిగించుకుని తల పంకించుకుంటూ నారమ్మ వెటకారంగా చూడగా "మా మ్మే, మాతల్లే, ఎంత పన్నాగమే తిరపతమ్మా?" అంటూ ఈసడించుకుంది గోవిందమ్మ. [6 వ పేజీ చూడుడు]

గృహ వైద్యం

ఆయుర్వేద వైద్యుడు

నంజు

నంజు అనగ వడలు వుబ్బిగాని లేక యెండిపోయి స్పర్శజ్ఞానము లేక తిమ్మిరులుగా నుండుట.

ఈవ్యాధి భుజించుపదార్థములలో శరీర పోషణకు కావలసిన ద్రవ్యములు లోపించుట. ఈద్రవ్యములనే ఆంగ్లమున విటమిన్సు అందురు. (vitamines) ఒక్కొకధాతువుకు ఒకవిధమైన విటమిను అవసరము.

(1) ధాతుపోషణకు అవసరమైన విటమినులు ఉన్న ఆహారములు తినకపోవుట (2) నిలువవుంచిన కూరగాయలు వగైరాలలో విటమినులు నశించును గనుక అటువంటి పదార్థములను తినుట (3) వేపుడుచేయుట వలన కూరలలో విటమినులు నశించును గనుక తరుచు వేపుడుకూరలు వగైరాలు తినుటవల్లగూడ వ్యాధి సంభవించును. అటుల సంభవించు వ్యాధులలో నంజు ఒకటి.

బలహీనము, పిక్కలలో నొప్పులు, ఆయాసము, యేమాత్రము శ్రమచేసినా గుండెలలో దడ, కాళ్లు వుబ్బరించుట మొదలగు గుణములు సంభవించును. క్రమేణ స్పర్శజ్ఞానము తగ్గును, వడలుతిమ్మిరి చురకుచుని సూదులుపొడిచిన ట్లుండుట, వ్యాధి ముదిరినకొద్ది బలహీనత యేర్పడి రోగినిలుచుండలేడు. కూర్చుండినను లేచుట, కష్టము, పిక్కలులాగుట, స్వరము క్షీణించుట, నాడి తొందరగ కొట్టుకొనును, జ్వర ముండదు, శరీర ఉష్ణము మామూలుకంటె తగ్గికూడ వుండవచ్చును. వడలు అంతే వుబ్బును, ఒకప్పుడు యెండిపోవును.

తిమ్మిరులు, బలహీనత, ఆయాసము, స్పర్శజ్ఞానము తగ్గుట వగైరాలవల్ల వ్యాధిని నిర్ణయించవచ్చును. కాని వుబ్బువున్నపుడు హృద్రోగముగాని మూత్రకోశమున వ్యాధిగాని వున్నది లేనిది [6 వ పేజీ చూడుడు]

సంస్కారం ముందు నడవకుండా సాంఘిక పరిణామం జరగలేదు

సాహిత్యానికీ, సంస్కారానికీ సరిఅయిన జాతీయత వెమ్మెముకగా వుండినట్టయితే, ఆసాహిత్య సంస్కారాలవల్ల నిజమైన ప్రయోజనం వుంది

[శ్రీ కొడవటిగంటి కుటుంబరావు]

ఈనాటి ఆర్థిక – సాంఘిక వాతావరణంలో వ్యక్తులు స్వప్రయత్నంవల్ల సాధించేది బహుస్వల్పం. వ్యక్తులప్రతిభకూ ఘనతకూ పూర్వం ఉండిన విలువ ఈనాడు లేదు. నియంతృత్వాలు చలామణీ అయే దేశాల్లోనే నియంతల పటాటోపం ప్రజలకు ఒకనురి కల్పించటానికి తోడ్పడుతున్నదే గాని ఆనియంత, వెనకాల ఎన్నో వేలమంది తలలుచేర్చి పనిచేస్తేనేగాని వ్యవహారకాండ వెళ్లిపోవటం లేదు.

మనుష్యులు అభివృద్ధికావాలంటే ఈ కాలంలో ఉమ్మడిగానే అభివృద్ధికావాలి. ఏనో మిమచూసుకుని కొంతమంది మనుష్యులంతా తామంతా ఒకజాతి అనేది గుర్తించి, ఆజాతీయత నాధారం చేసుకుని అభివృద్ధి సాధించాలి.

అనుకోని కొత్తజాతు లేర్పడుతున్నై

అయితే, ఒక చిక్కున్నది. మనుష్యులు ఒకరినించి ఒకరు చీలిపోవటానికి ఏ ఆధారమూ అక్కర్లేదుగాని, కొందరు మనుష్యులు కలిసి తామంతా ఒకేజాతి అనుకోవటానికి ఏనో గట్టిఆధారం కావాలి. ఆ ఆధారం ఎంతబలమైనదైతే ఆ జాతీయత అంతగట్టిగా ఉంటుంది. కొందరుమనుష్యులు కలిసి ఒక జాతి అనుకోవటానికి ఉన్న ఆధారాలన్నీ చూస్తే, ఏఆధారం గట్టిదో నిర్ణయించవచ్చు.

జాతులు సృష్టిలోనే ఏర్పడి, జన్మచేత వ్యాప్తం అవుతున్నవని ఒకసిద్ధాంతం ఉంది. ఈ సిద్ధాంతంప్రకారం నల్లవాళ్లంతా ఒకజాతీ, తెల్లవాళ్లంతా ఒకజాతీనూ; ఆర్యులంటూ ఒకజాతీ, అనార్యులంటూ మరోజాతీనూ; బ్రాహ్మణులంటూ ఒకజాతీ, క్షత్రియులంటూ ఇంకోజాతీ, వైశ్యులంటూ మరోజాతీ, శూద్రులంటూ వేరోజాతీనూ; సవర్ణులంటూ ఒకజాతీ, అవర్ణులంటూ వేరోజాతీనూ. ఆ విభజను ఒకదానికొకటి అడ్డంగావటమే కాక, ఈజాతులకు గట్టిలేదు. ఎందుకంటే తెల్లవాడికీ నల్లవాడికీ, ఆర్యుడికీ అనార్యుడికీ, సవర్ణుడికీ అవర్ణుడికీ సంపర్కం ఏర్పడి వారిమధ్య సంతానం కలగగానే సృష్టియొక్క నిర్ణయానికే మొప్పంగలిగి మనం అనుకోని కొత్తజాతు లేర్పడుతున్నై.

మతాన్ని పురస్కరించుకుని తెచ్చిపెట్టుకునేదానికి గట్టిలేదు

మతాన్నిబట్టి జాతులు నిర్ణయించటం మరోపద్ధతి. ఈపద్ధతిప్రకారం క్రిస్టియనులంతా ఒకజాతీ, ముస్లిములంతా మరోజాతీ, హిందువులంతా వేరోజాతీ, బౌద్ధులంతా ఇంకోజాతీ — ఈవిధంగా! ఇందులోనూ గట్టిలేదని తేలిపోయింది. క్రిస్టియనులు ఇతర క్రిస్టియనులమీద యుద్ధంచేసుకుని తమతమ విజయంకోసం ఒకేదేవుణ్ణి ప్రార్థించటాన్ని బట్టే ఈజాతీయత పొసగదని తెలుసుకోవచ్చు. పైగా, ఏమాత్రంమీద జిన్నాగారు పాకిస్తాను కావాలంటున్నాడో ఆమాత్రాన్ని పట్టుకుని మిగిలిన జాతులుకూడా ప్రపంచం అంతటా ఏర్పడి జాతిసైన్యాలు ప్రబలినట్టయితే, త్వరలో ప్రపంచంలో క్రిస్టియనులు తప్ప ఇంకెవరూ మిగలరు! అదీకాక, ఈనాటిప్రపంచంలో మనుష్యులు మతాలు మార్చుకోవటం జాస్తి; ఆపైన మతం మార్చుకోనివారిలోకూడా అనేకమతాల వారికి చెప్పుకోదగినంత మతావేశం లేదు. అందుచేత మతాన్ని పురస్కరించుకుని తెచ్చిపెట్టుకునేజాతీయత గట్టిగా ఉండదు.

వర్గవిభజన ఉండితీరుతుంది

ఒకే పరిపాలనకిందఉన్న జనమంతా ఒకే జాతి అనుకోవటం మరోపద్ధతి. ఈపద్ధతి ప్రకారం అమెరికాలో యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వంకింద ఉన్నవారంతా ఒకజాతి, బ్రిటిషుప్రభుత్వంకిందఉన్న జనాభా అంతా ఇంకోజాతి; మనదేశంలో బ్రిటిషుప్రభుత్వాధీనంలో ఉన్నవారంతా మరోజాతి, నైజాములో ఉన్నవారంతా ఇంకోజాతి, మైసూరువారంతా వేరోజాతి! పైచెప్పిన విభజనలకంటె ఇది గట్టిదనే చెప్పాలి. పరిపాలన అనేది విశిష్టమైన పుట్టుకకంటే, మతంకంటే యథార్థమైనదీ, ఆర్థిక – సాంఘికజీవితంతో అధికమైన సంబంధం [7 వ పేజీ చూడుడు]

అభ్యుదయం అంటే -

అభ్యుదయమనీ, అభ్యుదయ రచనలనీ, నవ్యసాహిత్యమనీ, నవ్య కళలనీ, ఆధునిక విజ్ఞానమనీ అనేకనినాదాలు, విషయాలూ, వస్తువులూ ప్రచారంలోకి వస్తున్నాయిరోజుల్లో. ఈశీర్షికలతో చాలాభావాలూ, ఉద్యమాలూ, రచనలూ విరివి అయ్యాయి. మనవిజ్ఞానంలో అయితేనేం, ఆదర్శాల్లో, ఆలోచనల్లో, సంస్కృతిలో, వేష, భాషల్లో, కట్టుబాటులలో, రీతులలో అయితేనేం—కొత్తమార్గాల నవలంబిస్తున్నామనం – క్లుప్తంగా చెప్పాలిస్తే జీవితంలో ప్రతీరంగంలోనూ ఏదో ఓమార్పు, ఒకలకలం కనపడుతున్నదీనాడు.

మన పూర్వ లెరుగనిభావాలెన్నో మనలో యిప్పుడు చలామణీ అవుతున్నాయి. వారికి వింతగానూ, ఉపద్రవకరంగానూ కనిపించే ఉద్దేశాలెన్నో యిప్పుడు పరిపాటై, మనరక్తనాళాల్లో ప్రవహిస్తున్నాయి. వారికి మహాహేయంగా కనిపించిన విషయాలు కొన్ని మనకి మహాపహజ మయిపోయినయ్. మహాపవిత్రంగా కనిపించిన ఆశయాలు మలిన మైపోయి సంఘవిద్రోహకరంగా అయినయి. వ్యక్తిజీవితంలో, సంఘజీవితంలో, స్త్రీ పురుషజీవితంలో—యింతకు ముందెన్నడూ కనివిని ఎరుగని తుఫాను బయలుదేరింది. ఇక, యిది తగ్గేచిహ్నాలేమీ కనపట్టం లేదు సరికదా, నానాటికి వృద్ధి చెందుతూ పాతవిలువల్ని మార్చేందుకో, కొన్నిటిని రద్దు చేయడానికో లేక పూర్తిగా తుడిచేయడానికో చెలరేగుతోంది.

చాలా అవసరం

ఈతుఫానూ, యీ ఆంకోళనలూంచీ వినపడుతున్నాయి అనేకనినాదాలు. 'అభ్యుదయం' 'స్వేచ్ఛ' 'విప్లవం' 'నూతన ప్రపంచం'—యింకా యింకా లెక్కలేనన్ని నినాదాలు ప్రబలుతున్నాయి. ఆనినాదాల ననుసరించుకునే ఆశయాలూ, ప్రవర్తనలూ, ప్రయోగాలూ, పోకడలూ, రచనలూ సృష్టించబడుతూ వస్తున్నాయి. అయితే – ఇన్నినినాదాలు యిప్పుడు ప్రబలడానికి కారణ మేమిటి? వీటిలో ఏమైనా ప్రత్యేకతా, నిర్వచనీయమైన విశేషమేమైనా ఉన్నాయా అని ఆలోచించే బాధ్యతా ప్రతీవ్యక్తికీ ఉంది. ఎవరోకొందరు యువకులూ, (బహుశా) మతి చలించినవాళ్లూ కొత్తరంగుల్ని చూసి భ్రమించి పోతున్నవారూ పెటుతున్నగోల యిది అనుకొనేరోజులు పోయినయి. ఈ దుమారం ప్రతీ వ్యక్తిజీవితంలోనూ ప్రవేశించి, సంఘజీవితమంతటా అలుముకొంటున్నాదది. కనుక దీనిని తేలిగ్గా చిన్నపిల్లల జెర్రికేకల్లా భావించకుండా అర్థంచేసుకోడానికి ప్రయత్నించడం ప్రస్తుతానికీ, భావిసభ్యత్వానికీకూడా చాలా అవసరం. [7 వ పేజీ చూడుడు]

కథలు – గాథలు ★ ★ శ్రీ దిగవల్లి వెంకటశివరావు

"అధర్మానికి వెనుదియ్యనివారు"

ఫ్రెంచివారూ ఇంగ్లీషువారూ తగాదాలు పడడంలో ఫ్రెంచివారి పురుచేసిన ఇంగ్లీషువారు దోచుకోడమూ ఇంగ్లీషువారి చెన్నపట్నాన్ని ఫ్రెంచివారు కొల్లగొట్టడమూ జరిగింది. ఇంగ్లీషువారు 1778 లో పుదుచేరీ పట్టుకున్న తరవాత మైసూరు రాజ్యంలో చేరిన మాహీ అనే చిన్నగ్రామాన్ని కొల్లపెట్టారు. అంతట మైసూరు సుల్తాను హైదరాలీ వీరిని మందలించాడు గాని వీరు వినిపించుకోలేదు. అందువల్ల హైదరాలీ వీరికి బుద్ధి చెప్పడానికి కర్ణాటకంలో ఇంగ్లీషువారి కున్న రాజ్యభాగాలపైకి దండెత్తి వచ్చాడు. అప్పు డక్కడిప్రజలు హైదరాలీ తమ్ము నాశనం చెయ్యడానికి వచ్చిన శత్రువును మాచినట్లు చూడక కేవలమూ తమ్ము రక్షించడానికి వచ్చిన మహానుభావుణ్ణి చూసినట్లు చూశారని ఆంగ్లచరిత్రకారుడైన మిల్లు వ్రాశాడు! ఆసమయంలో ఇంగ్లీషు నేవలను నడిపిన నేనానికూడా "ఈ హైదరాలీ దేశప్రజల అనురాగానికి పాత్రుడుగా వున్నాడని" వ్రాశాడు. హైదరాలీ ఆర్కాటును, వేలును పట్టుకున్నప్పుడు ప్రజలను చాలాదయతో కాపాడినాడనిన్నీ తన సైనికు లెవ్వరూ లూటీలు, దోపిళ్లూ, చేయకుండాను, విచ్చలవిడిగా సంచరించకుండాను కట్టడిచేశాడనిన్నీ ప్రజలు నిర్భయంగా సుఖజీవనం చేయడానికి వీలైనదనిన్నీ ఇంగ్లీషు ఉద్యోగులకు భోజనానికి కావలసిన భత్యాలిచ్చి కాపాడినాడనిన్నీ టారెన్సు అనే పార్లమెంటు మెంబరు వ్రాశాడు.

హైదరాలీ చనిపోయి తరవాత ఇంగ్లీషువారు టిప్పూసుల్తానుమంత్రితో కుట్రచేసి శ్రీరంగపట్నంకోటను పట్టుకొన్నప్పుడు తమ మామూలుకు భిన్నం లేకుండా తెల్లపైకులను పట్టంపైన పడి దోచుకోవడానికి ఉసూరీ యిచ్చారు. అప్పుడు జరిగిన దోపిడి ఘోరకృత్యాలు వర్ణనాతీతములు. బహిరంగంగా పంచుకున్న సొమ్ము 25 లక్షల కరుకు వరహాలకు పైబడింది. రహస్యంగా దొరికిందు ఎవరికి వారు జేబులో వేసుకున్నారు. కజానాలో ఉన్న ధనరాసులలోను జవాహిరీలోనూ కొంత కుంపిణీకజానా లాలా కి చేర్చారు. కొంత హరించారు. ఈ లీభత్సాన్ని గురించి కొందరు చరిత్రకారులు వర్ణించారు.

అయితే పై సంగతులు మనపిల్లలు చదివే హిందూదేశచరిత్రలో వుండవు. మన రాజులు, నవాబులు దుర్మార్గులనిన్నీ, క్రూరులనిన్నీ, ఎన్ని అన్యాయాలు చేసినా, దొరలందరూ దేవత లనిన్నీ చిత్రించే చరిత్రలే మన విశ్వవిద్యాలయాలలో వుపయోగిస్తారు. ఆంగ్లప్రభుభక్తిని బోధించే చరిత్రలను రచించడంలో అగ్రగణ్యుడైన విన్సెంటు స్మిత్తుగారి గ్రంథమే అధికారులకు ప్రమాణ గ్రంథం. హైదరాలీని గురించి ఈ స్మిత్తుగారు ఏమి వ్రాశారో మచ్చుకోసం కొన్ని చూస్తారా?

"దక్షిణదేశమున హైదరాలీయున్నూ, ఉత్తరాన (శిక్కుల రాజైన) రణజీతసింగున్నూ 18 వ తాబ్జపు కల్లోలంలో పైకివచ్చిన క్రూరులైన దరోడీలు (Adventurers) ఇద్దరూ నిరక్షరకుక్షులు, అధర్మానికి వెనుదియ్యనివారు. హైదరాలీకి మతము లేదు, నీతిలేదు, జాలిలేదు. ప్రతిపనియనూ అతిశ్రద్ధగా స్వయంగా నిర్వహించడము, కిరాతకపు దారుణకృత్యాలు జరిగించడము అతని పరిపాలనలో అవలంబించే పద్ధతులు" అని స్మిత్తుగారు వ్రాశారు. ఇది నిజమైనా కాకపోయినా ఆంగ్లేయులుకూడా ఆకల్లోలంలో పైకివచ్చిన దరోడీలేననిన్నీ వారు చేసిన చర్యలలోకూడా చాలా అన్యాయాలు ఘోరాలు వున్నాయనిన్నీ స్మిత్తుగారు ఎరగకపోలేదు. తాను వ్రాస్తూవున్నది జాతీయచరిత్ర కాదనిన్నీ పాఠకులకోసం పాలకజాతివారు వ్రాస్తూవున్న ప్రభుభక్తిపాఠాలు బోధించే ప్రచారకగ్రంథమనిన్నీ ఎరిగివుండే బుద్ధిపూర్వకంగానే వ్రాసినవ్రాత లివి. మిల్లు వ్రాసినసంగతులూ, టారెన్సువ్రాసిన అంశాలూ ఆయనకు తెలియకపోలేదు. అవి ఎవరో నలుగురు చదవవచ్చును. ఇంగ్లీషుప్రభుత్వంకింద పనిచేసి బడిపంతుళ్లూ, దొరల వాక్రుచుంచి తిరిగే విశ్వవిద్యాలయాధికారులు తన పుస్తకాన్నే పిల్లలచేత చదివిస్తారని స్మిత్తుగారికి ధైర్యం. స్మిత్తుగారు దేశచరిత్రరచనలో అధర్మానికి వెనుదియ్యనివారు. స్మిత్తుగారి అసత్యపు వ్రాతలు చదివిచదివి పట్టలేక ఒకమాటు నామిత్రులు బౌద్ధమహాయోగ గ్రంథకర్త యశఃకాయులు శ్రీ వేటూరి సత్యనారాయణగారు నాతో ఇలాగ అన్నారు. ఈస్మిత్తు మనకు ఒక మహోపకారంచేశాడు. యథార్థ చరిత్రరచనకు సులభమైన మార్గం చూపించాడు దీని కీలకం ఇది: ఇతడు వ్రాసిన అంశాలన్నీ మనం గ్రహించనవసరం, ఇతడు అవునన్నది కాదనడమూ కాదన్నది అవునననడమూ—ఇంతే; సత్యచరిత్ర వ్రాసినట్లవుతుంది." ఈసూత్రాన్ని అనుసరించి ముఖ్యంగా ఆంగ్లేయులను గురించీ భారతీయులను గురించీ స్మిత్తువ్రాసిన వ్రాతలను పరిశీలిస్తే తప్పకుండా యథార్థచరిత్ర తేలుతుందని నాకుమాత్రం తోచింది. కావలిస్తే మీరు కూడా చూడండి.

★ ★ చిత్రాలు ★ ★

నిర్వాణం

ఈ కోమము మూడుపద్మములుగా నుండును; ఈమూడును దోషభూయిష్ఠములే. జిహ్వాచాపల్యము, ధనాశ, ఇంద్రియలోలత్వము మొదటితరగతిని. రెండవది అహంకృతి ముక్తము; వ్యక్తుల అమృతత్వాపేక్ష ఆత్మబాధము కొరకు భౌతికాధిపత్యముకొరకు గలుగుతుంది. మొదటిసగము మొదటితరగతిలో చేరును. నివిధరూపమగు ఈకామము ఆత్మార్థిగా జయించినచో, జీవితపు బాధలను ఆశాభంగములను పోవును. అట్లు పూర్తిగా కామము జితమై అహంభావము తొలగిన మీదట ఆత్మకు సహజమగు శాంతిశ్రేయము కలుగును; ఇదియే నిర్వాణము, బుద్ధునియుపదేశసారమిది. హెచ్. జి. వెల్సు.

క్రోధజ్వాల

మానవుని స్వభావమున క్రోధమునైపునకు వాలు కలదు. స్వార్థముపై దెబ్బపడినప్పుడు, లేక అపకీర్తి మాచరింపబడినప్పుడు, లేక ప్రాణమునకు ప్రియమైన వస్తువుపైగాని భావముపైగాని దౌర్జన్యము మాపబడినప్పుడు సర్వప్రాణులందును నిహితమైయున్న క్రోధవహ్ని జ్వాలయై లేచును. క్రోధముయొక్క అతిశయమువలనను దాని ఆంగగతివలనను ద్వేషమును, ద్వేషజాతమైన కార్యములును పొడమును.

అరవింద ఘోష్.

వయోధర్మం

వొక్క మగవాడే కాదు. మగజాతంతా యిదేవిధము. సృష్టిని పరికించి చూడు. మగపేమలి, కోకిలపుంజు, మగచిమ్మచీమొదలైన జంతువులన్నింటికీ వయస్సు వచ్చేటప్పటికి అత్యంతసుందరమైన రోమపుంజమునిచ్చి సుమపానాన్ని కల్పిస్తాడు. యీ మోహనరూపాలు స్త్రీ జంతువులను నాకర్షిస్తవి. అయినా, స్త్రీలు సహజసుందరులు గనుకనే వయస్సు వచ్చినప్పటికి ప్రత్యేకమైన బాహ్యసౌందర్య చిహ్నాలను గల్పించలేదు వయస్సు స్త్రీల సహజసౌందర్యానికి పరాభవమే పెడుతుంది. వున్నవ లక్ష్మీనారాయణ.

ప్రకటన

మా షేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహిత వగయిరా గ్రంథములు మావద్దకు - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరుకును. కేటలాగు ఉచితము. అడ్రసు:—

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి (M. S. M. Ry.) తూర్పు గోదావరిజిల్లా.

పటాల్వేము, ధాతుపుష్టి శక్తి నొసంగుటలో 63 సంవత్సరాలుండి జగద్విఖ్యాతి గాంచిన ఆతంకనిగ్రహమాత్రలు వాడుడు. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/-

ఆతంకనిగ్రహ ఫార్మసీ, 26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్‌స్టోరు, పార్కుగేట్లు, బెజవాడ తాతా జాలయ్య సెట్టి, జనరల్ మర్చెంటు, ఒంగోలు.

దగ్గు, పడిసెము, గొంతునొప్పి మున్నగు బాధలను నిర్మూలించి రొమ్మును, ఊపిరితిత్తులను కాపాడుటకు జామా ఆయిల్ దివ్యౌషధము

లక్ష్మీ బ్రాండు (లేబరేటరీస్)

జామా ఆయిల్ అన్ని నొప్పులను శీఘ్రముగ పోగొట్టును

అమరచంద్ శోభాచంద్, P. T. Madras

ఈ వారపు శుభాశుభాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

మే 31-వ తేదీ మొదలు జూన్ 6-వ తేదీ వరకు

[లగ్నఫలములను జన్మలగ్న చంద్ర (గోచార) లగ్నములననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన ప్రమాణములుగ నెంచరాదు].

గ్రహస్థితి

రవి, బుధ, శుక్రులు (వృషభం) చంద్రుడు (మేష, వృషభ, మిథున, కటకములు) కుజుడు (మీనం) శని, నక్షత్రులు (కటకం) 2. సూర్యసమాంశ.

ధరలు

[ఈధరలు గ్రహబలపరీక్షకులు ననుసరించి వ్రాయబడినవి. కేవలము అనుసరణీయములు కావు.]

పట్టు, ఉన్ని, ప్రత్తి (జారిల్లా) నూలు

పట్టు, ఉన్ని లభియింపుదును. శుక్రుని రాశిబలమువలన నండియా వస్త్రములు, నూలుధరలు మార్పు చెందును, దేశీయప్రత్తి, దూది 4 వ వారములో ధర హెచ్చును.

బంగారు - వెండి

చలామణి క్లిష్టముగ ఉండును. స్థైర్యలేమన్ తగదు.

వాటాలు

1 మొదలు క్రమేణా చలామణి ప్రోత్సాహకరము కాదు.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొల్లుధాన్యములు 1 నుండి కొంచెము తగ్గును, నూనెధాన్యములు ప్రోత్సాహకరము కాదు. కారపువస్తువులు కొంచెము తగ్గి మరల 3 నుండి హెచ్చవచ్చును.

శుభముహూర్తములు

6 వ తేదీ తి॥ శి॥ రాత్రి పునర్వసు॥ మేషం 4-30 గం॥లకు వివాహాదులకు రహితం.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

లగ్నం క్రూర గ్రహసమ్యక్స్థం అవటం చేత ఈవారంలోకూడా యత్నకార్యాలు అనుకూలం అనడానికి వీల్లేదు. వృత్తి వ్యాపారాల్లో కేవలం అదృష్టం ప్రధానం కాని మీ నైపుణ్యం, బుద్ధి, మేధా, ఏవీ అక్కరకు రావని అనుభవానికి వస్తే. ప్రయాణం సౌఖ్యం గావుండదు. కుటుంబంలో ఖర్చులు ఎట్లా భరిస్తామా అని అనుకుంటారు. స్థైర్యలేమన్ అపండి.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో లగ్నంలోని గ్రహబలం మీ వృత్తి వ్యాపారాల్లో లాభనష్టాలు ఏలాయున్నా ఉత్సాహంతో ఉండటమే కాకుండా యత్నకార్యాలు అశాజనకంగా కూడా వుండేసూచన లున్నై. సమయంలో డబ్బు సర్దుబాటు కావడానికీ, ప్రయాణంలాభకరంగా వుండడానికీ వీలుంది. కుటుంబంలో అభిప్రాయభేదాలు సర్దుబాటు అవుతవి. నూతనయత్నం 1, 3, 4 కొంత లాభకరం.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో మీకుటుంబ, ఆర్థికపరిస్థితులు మేలుగా వున్నా వృత్తివ్యాపారాల్లో ప్రత్యేకంగా శ్రద్ధ, జాగ్రత్త వహించడం అవసరం. ముఖ్యపరిష్కారాలు ఆపుకుంటేనే మేలు. ప్రయాణంజరిగినా సౌఖ్యకరం కాదు. క్రింది నౌకరులతో తగాదా, పై ఆధికారులతో వాదం, ఉద్యోగంలో కలుగుతుంది. నూతనయత్నం 2, 3 తేదీలలో తప్ప లాభకరం.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

గురువు లగ్నంలో చేరాడని సంతోషించవద్దు. ముఖ్యగ్రహబలం అంతా భాగ్యాధిలగ్నంలోకా యున్నా యత్నలాభం పొందడానికి ఆలస్యం అవుతూ యుంటుంది. ఉత్సాహంతో వృత్తివ్యాపారాలు సాగించలేకపోతారు. ప్రయాణం వారాంతంలో కాని సాగదు. ముఖ్యపరిష్కారాల్లో తగాదాలకు వీలుంది. నూతనయత్నం 4, 6 లాభకరం.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో గ్రహబలం వృత్తి వ్యాపారాలు ఉత్సాహంతో సాగించడానికి అనుకూలిస్తుంది. అయినా పట్టుదలకూడా కొంత అవసరం. ప్రయాణం చేయవలసియుండినా అనుకున్నట్టు సాగదు. అష్టమశుక్రజనివల్ల కంట్లోనుంటగా వుంటవి. ఆరోగ్యం తగ్గవచ్చు. ఆహారవిహారాలల్లో జాగ్రత్త అవసరం. బదులు పనుకబడుతుంది. 3 4 యత్నలాభం పుభవార్త.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో లాభంలో సప్తమ భాగ్యాధిపతుల కలయిక మీప్రతికూలతలను మించడానికి అనుకూలిస్తుంది. రాత్రప్రయత్నాలు చేస్తారు. సప్తమంలో అంగారకుడు ఉత్సాహంతో వృత్తివ్యాపారాలు సాగించ ఊపయోగించినా ఏమాత్రం అజాగ్రత్తగావున్నా పరిస్థితులు తారుమారు చేయవచ్చు. జాగ్రత్త అవసరం. 5. 6 యత్న జయం.

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 2-వ తేదీ రాజ్యంలో రెండు శుభగ్రహముల సమాంశ, మీపరిస్థితుల్లో గతవర్షంలో మిన్నుకు ఎంతకలచిందో ఉత్తరోత్తరా అంతయోగాన్ని సూచిస్తుంది. ఇది మీ విజయసూచన. క్రొత్త ఎత్తులకు పునాదులు వేయండి. కుటుంబ కార్యాలు వెనుకబడుతవి. ప్రయాణం 1 తర్వాత లాభంవదు. నూతనయత్నం 31-1-6 లాభకరం. 3 తేదీనొప్పి, అపకీర్తి

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో 31,1,6 తేదీల్లో తప్ప కొంతకాలంగా కాకనిలిచిన పరిష్కారాలు ముగించుకోడానికీ, ఎదటిపార్టీతో రాజీకి అవకాశాలు కలుగుతై. వృత్తివ్యాపారాలు యథాప్రకారం నడుస్తవి. ప్రయాణం 4,5 ల్లో లాభకరం. ఉద్యోగంలో పైవారితో సమాధానం కుదురుతుంది. నూతనయత్నం ఆపుకోండి. 1. శుభవార్త, 5. శ్రమ.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో గ్రహబలం మీవృత్తివ్యాపారాల్లో పరిస్థితులను చక్కబెట్టుకోడానికి ఉపకరిస్తుంది. మీ స్నేహితులకు మీ సలహా ఎంతో లాభిస్తుంది. ఉద్యోగనౌకరీల్లో అభిప్రాయభేదాలు కలుగుతవి. చదువునందు శ్రద్ధ హెచ్చుతుంది. ప్రయాణం 5 లోపుగా ముగించుకోవడం అవసరం. ఉత్తరోత్తరా మీదర్జా హెచ్చేసూచన లున్నై.

మకరం

(ఉత్తరాషాఢ 2 3 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈవారంలో గ్రహసంచారం మీవృత్తి వ్యాపారాల్లో ప్రోత్సాహం కలిగించేసూచన లేవీ లేవు. స్థైర్యలేమన్ బొత్తిగా తలకెట్టవద్దు. పెద్దపెట్టుబడులతో వ్యాపారాలు మానుకుంటేనే మేలనిపిస్తుంది కుటుంబంలో సోదరులతో, భాగస్థులతో అభిప్రాయభేదాలు కలుగుతవి. ప్రయాణం వారాంతంలో కాని సాగదు. 4. 5 శుభవార్త, లాభం.

కుంభం

(ధనిష్ఠ 3.4 పాదాలు, శతభిషం, పూర్వభాద్ర 1. 2.3 పాదాలు)

గురువు ఆరవరాశిప్రవేశం, రాజ్యాధికోణంలో వుండడంచేత మీ వృత్తి వ్యాపారాల్లో ఉద్యోగనౌకరీల్లో ప్రోత్సాహం కలిగిస్తుంది. కాని కుటుంబాలలో కుజసంబంధంవల్ల పెట్టుబడిలో జాగ్రత్త అవసరం. మనస్సు స్థిమితంగా యుండదు. ప్రయాణం సాగదు. నూతనయత్నం, ముఖ్యపరిష్కారం 31. 1. 6 తప్ప తలపెట్టవద్దు.

మీనం

(పూర్వభాద్ర 4 పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

లగ్నాధిపతికి అష్టాష్టమం కదలడం శుభసూచకం. లగ్నంలో కుజుడు వృత్తివ్యాపారాల్లో ఉత్సాహం కలిగిస్తాడు. ముఖ్యపరిష్కారాలు కొన్ని కారణాలవల్ల 2, 3 తేదీల్లోనే ముగించుకోవలసియుంటుంది. ప్రయాణం నిలుస్తుంది. కుటుంబంలో అభిప్రాయభేదాలకు వీలుంది. ఇతరులను నమ్మి ఏమీ చేయవద్దు. చదువు సాగుతుంది. 2 3 యత్న జయం, శుభవార్త.

బయో - టోన

మీబిడ్డల ఆరోగ్యమునకు

దివ్యమైన బయో కెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముక పుష్టిని, ఆరోగ్యకరమైన దేహదార్ఢ్యమును చేకూర్చును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు 1-8-0. తిపాలాచార్జి అదనము. కోరినవారికి పూర్తివివరములు పంపబడును. ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లమున వ్రాయుడు.

ROY & COMPANY.,
Princess Street, Bombay.2.

అభ్యుదయం అంటే -

(2-వ పేజీ తరువాయి)

నిజానికి మానవత్వమే యిస్థితికి తుదిలోంచి ప్రకటిస్తోంది. ఇంతకుముందనేకమార్గాలు వచ్చినై, అనేకతుఫానులు రేగినయ్. కాని అవన్నీకూడా ఏకొద్దిమంది వ్యక్తులనో, వర్గాలనో ఎదిరిస్తూ, బెదిరిస్తూ, మారుస్తూవచ్చాయి జీవితంలో ఏమార్పో ఏరంగంలోనో స్వల్పతరహా సర్దుకోడాలతో తీరిపోయిం దప్పుడు. కొన్ని కొన్ని భాగాల్లో రసంతైనా సందడి చేయలేకపోయినాయవి. ఉదాహరణంగా విజ్ఞానం తీసుకుం టే - పూర్వం ఏది ఎట్లా మార్పు చెందినా, ఏమతాలెట్లా పరిణమించినా, భౌతికశాస్త్రంలో మాత్రం (Physics) యిట్లాంటి రుమారం ఎన్నడూ కలగదనీ, అందుచేత తుణతుణలాడుతో తాడుమారై పోతూన్న యీప్రపంచంలో అది మానవుడికి శాశ్వతంగా స్థిరమైన లంగరు ప్రసాదించినట్టు వైజ్ఞానికులు సంతోషించారు. "విగ్రహధ్వంసకత్వం" (Iconoclasm) అనేది మతం, సంఘాచారాల్లో, రాజకీయాల్లోనూ, ఇంకా కాకపోతే నీతివిధానాల్లోనే అనుకున్నారు వైజ్ఞానికులు. కాని—యిప్పుడా అనుకున్నదంతా 'సిద్ధాంతరూపంలోకూడా కంపం కనపడుతోంది. అందులోనూ పెనుగాలులు లేచినయి. అన్నిటినీ నిర్దాక్షిణ్యంగా భేదిస్తూ 'విగ్రహధ్వంసకుడు' (Iconoclast) అందులోనూ ప్రవేశించాడు. అట్లాంటప్పుడు యితరరంగాల్లో చెప్పనక్కరలేదు. అక్షరాలా మానవత్వం అంతా ఓ సంధిగ్ధావస్థ - ఓక్లిష్టపరిస్థితిలో చిక్కుకున్నాడి. వివిధ గమ్యస్థానాలకీదారితీసే మహాజంక్షన్ దగ్గరికి చేరుకుని ఏమార్గాన్ని పోవాలి? అని ప్రశ్నించుకుంటోంది. మందుగిడ్డంగులూ, విమానాయలులూ, తుపాకిమోతలూ, బాంబులమధ్యపడి ఉంటుందో ఊకుతుందో ఏనియుషాన్ని చీకటిలో ముణిగిపోతుందో అని సభ్యత్వం ప్రతిక్షణమూ రెపరెప కొట్టుకుంటోంది. వీటిమధ్యపడి నలిగిపోతూన్న మానవుణ్ణి తీవ్రాలోచనలో పడుతూ, తనలోనూ, తన చుట్టూ ఉంటూ, తనని శాసిస్తూన్న జీవితవిధానంలోనే ఘోరమైన లోపాలూ, కంటకశకలాలూ, పొరపాటులూ ఉన్నాయని గుర్తిస్తున్నాడు. ఆపొరపాట్లని పరిష్కరించి తీవ్రమైన మార్పులు తీసుకువస్తేకాని-నిజమైన సభ్యత్వానికీ, అభివృద్ధికీ పరిణామైన వాతావరణం ఏర్పడదనీ, వాతావిలువల్ని తిరిగీ వెలకట్టడమో, మార్చడమో జరిగితేనే కాని అట్లాంటి మార్పులు రావనీ ధృఢనిశ్చయాన్ని పొందుతున్నాడు. శాశ్వతమూ, అచంచలమూ అనుకున్న మానవస్వభావమే పరివర్తన చెందుతోంది. అపరివర్తనయొక్క బాహ్యచిహ్నాలే, సాంకేతిక చిహ్నాలే యీనానాదాలుచేసుకుని, మానసికారోగ్యాన్ని కోలేప్రతి స్త్రీ పురుషుడూ యీపరివర్తనని, యీనానాదార్థాన్ని అవగాహన చేసుకోటానికి ప్రయత్నించాలి. అట్లా చేయలేని వ్యక్తి కాలం మించిపోయినతర్వాత, సభ్యత్వం ముందుకుపోగా మిగిలిపోయిన శూన్యంలో బిక్కమొహం వేయవలిసి ఉంటుంది.

కాని — తీవ్రమైన మార్పులు వస్తూన్న సమయాల్లో దానికి తగిన దూరదృష్టీ తీక్ష్ణదృక్పథం అవసరం - పదండి పదండి పదండి ముందుకు తోసుకుపోదాం అని ఉత్సాహంతో లేచే ముందు ఆముందుకంటే ఏమిటో నిర్వచించుకోకపోతే తీరాతోసుకుపోయినతరవాత అది వెనక్కు పోవడమయిన పరిస్థితులు చరిత్రలో అనేక మున్నాయి. ప్రస్తుత ఘోరపరిస్థితుల్లో, భయానక దృశ్యాల్లోనూ నేర్చుకున్న పాఠాలవల్ల మార్పవసరం అనిపిస్తుంటాక ఆ రావాలిసిన 'మార్పు' స్వరూపాన్ని ముందుగానే స్పష్టముగా చిత్రించుకోవాలి. లేకపోతే యింతకన్నా వికృతమైన రూపం ఏర్పడదన్న గారంటీ ఏమీ లేదు మానవుడికి.

యిది గుర్తించాలి

అంటేతే అదర్శాలకీ, పదాలకీ అర్థం నిర్వచించుకోవాలి —

అభ్యుదయం అంటేఏమిటి? యీప్రశ్నకు సరియైన నిర్వచన యివ్వగలిగితే దీనికి సంబంధించిన అనేకప్రశ్నలూ, సమస్యలూ వాటంతటవే పరిష్కరించుకుంటాయి — యీప్రశ్నకు సరియైన సమాధానం తాత్వికంగా, వైజ్ఞానికంగా, భౌతికంగా మానవుడు జీవించే జీవితరంగాలన్నిటికీ సంబంధిస్తూ రావాలి — వీటన్నిటినీ చేర్చేరుగా ఆలోచించేముందు ఒక్కసత్యాన్ని గుర్తించినట్టయితే మన దృష్టిలో చాలా అడ్డంకులు తొలగిపోతాయి. అదేమిటంటే—మానవుడు కాని, మానవస్వభావంకాని ఎన్నడూ స్థిరంగా - అచ్యుతంగా - సనాతనంగా ఒక్కలా ఉండిపోలేదు. 'సంఘం' 'నీతి' 'మంచీ' 'చెడ్డా' యిట్లాటిపదాలికి ఎప్పటికీ మారని శాశ్వతార్థమూ లేదు. మానవుడి వాతావరణంతోపాటు అవీ మారుతూవచ్చినయి. కనక ఆవాతావరణంలోంచి తప్పిస్తే వాటి కర్థంలేదు. నానాటికీ స్థిరంగా పొందుతూన్న 'మార్పు' తప్పిస్తే 'స్థిరత్వ' మనేది లేదు మానవసభ్యత్వానికి. ఎప్పటికప్పుడు తన శక్తీ, అవసరాలబట్టి మార్పు చెందుతూండడమే దానిస్థిరగుణం. యిది గుర్తించాలి అభ్యుదయకారులు.

మరోవిషయం - ప్రకృతి శక్తుల్నీ, ప్రకృతిరహస్యాలనీ మానవు డర్థంచేసుకోనా డేర్పడిన ఏమతాలెట్లా చెప్పినా ఏమి చెప్పినా మనకి తెలిసిన మానవజీవితమంతా మానవుడి భౌతిక జీవితమే పంఘానికి అతని భౌతిక జీవిత పురోభివృద్ధికీ తగినవసరు లేర్పరచడమే ముఖ్యమైన కర్తవ్యం—స్త్రీపురుషవివక్షణ లేకుండా ప్రతీవ్యక్తికీ యితరుల అభివృద్ధి కడ్డురాకుండా తను ఎంత పురోభివృద్ధి చెందగలడో అంతవరకూ అవకాశాలూ, సాధనలూ కల్పించాలి. ప్రతీవ్యక్తికీ కొన్ని జీవితావసరాలూ, అవకాశాలూ అవసరం. కాని అవికూడా స్థిరంగా ఒక్కమారే ఏర్పడిపోలేదు. వృద్ధిపొందుతున్న కొద్దీ అవి హెచ్చవుతయి. కనుక సంఘమనేది వాటిని తృప్తిపరుస్తూఉండాలి — ఆ మార్పుకట్టుబాట్లూ, నీతులూ, సంబంధాలూ, వాటికనుగుణంగా మార్చుకుంటూ ఉండాలి — అంతేకాదు—రోజురోజూ ప్రకృతిశక్తుల్ని అధీనంలోకి తెచ్చుకుంటూ మానవుడికి కొత్త అవసరాలూ, కొత్త